జగిత్యాలలోని వినాయకనగర్‌లో బతుకమ్మలతో మహిళలు, యువతులు, చిన్నారులు

కోరుట్ల: పట్టణంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, యువతులు, చిన్నారులు

పెగడపల్లి: మండల కేంద్రంలో..

ఘనంగా పూల పండుగ

- జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలు
- ఆడిపాడిన ఆడబిడ్డలు

జగిత్యాలలో బతుకమ్మలతో యువతులు

జగిత్యాల/ధర్మపురి/కోరుట్ల/సారంగాపూర్/కొడిమ్యాల/మేడిపల్లి/పెగడపల్లి/వెల్గటూర్/గొల్లపల్లి, అక్టోబర్ 10: జిల్లా వ్యాప్తంగా గురువారం సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చారు. సాయంత్రం ప్రధాన కూడళ్లు, సంఘాల ఆవరణలో బతుకమ్మలను పెట్టి ఆడిపాడారు. అనంతరం సమీపంలోని వాగులు, చెరువుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మహిళలు ఒకరికొకరు వాయినం ఇచ్చి పుచ్చుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. ధర్మపురి, కోరుట్ల పట్టణాలతో పాటు సారంగాపూర్, కొడిమ్యాల, మేడిపల్లి, భీమారం, పెగడపల్లి, వెల్గటూర్, ఎండపల్లి, గొల్లపల్లి మండలాల్లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాగా, కరీంనగర్‌లోని నివాసంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కుటుంబసభ్యులతో కలిసి బతుకమ్మను పేర్చారు. ధర్మపురిలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, కొడిమ్యాలలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బతుకమ్మ వేడుకలకు హాజరయ్యారు. కోరుట్ల పట్టణంలో ఉత్తమ బతుకమ్మలకు కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు బహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

కోరుట్ల: కోరుట్లలో బతుకమ్మలతో మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య, తదితరులు

వెల్గటూర్: మండల కేంద్రంలో..

కోరుట్ల: కోరుట్లలో బతుకమ్మలతో యువతులు

కొడిమ్యాల:మండల కేంద్రంలో..

కొడిమ్యాల: బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

జగిత్యాల: పట్టణంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, యువతులు

ధర్మపురి: టీటీడీ కల్యాణ మండపంలో..

ధర్మపురి: బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్న మహిళలు, యువతులు

ధర్మపురి: బతుకమ్మ పేర్చుతున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

సారంగాపూర్: బతుకమ్మ ఆడుతున్న మహిళలు

సారంగాపూర్: బతుకమ్మలతో మహిళలు, యువతులు, చిన్నారులు

గొల్లపల్లి: మండల కేంద్రంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ధర్మపురి: బతుకమ్మతో యువతులు

జగిత్యాలలో వాయినం ఇచ్చుకుంటున్న మహిళలు

కొడిమ్యాల: మండల కేంద్రంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

అన్నాచెల్లెకు టీచర్ జాబ్స్

- ఎస్టీ కేటగిరీలో ఇద్దరికి జిల్లా ఫస్ట్ ర్యాంక్

సారంగాపూర్, అక్టోబర్ 10: ఒకే ఇంట్లో ఇద్దరూ అన్నా చెల్లెలు టీచర్ ఉద్యోగం పొందారు. ఎస్టీ కేటగిరీలో జిల్లాలో మొదటి ర్యాంక్ సాధించి కొలువుకొట్టారు. వివరాల్లోకి వెళ్తే.. సారంగాపూర్ మండలం ధర్మనాయక్ తండాకు చెందిన గుగులోత్ రాజేశ్-నీల దంపతులు వ్యవసాయం చేసుకుంటూ ఇద్దరు పిల్లలు పవన్‌కళ్యాణ్, శిరీషను కష్టపడి బీఎస్సీ, బీఈడీ వరకు చదివించారు. డీఎస్సీ ఫలితాల్లో ఇద్దరు ఎస్టీ కేటగిరీలో జిల్లా మొదటి ర్యాంక్ సాధించి టీచర్ కొలువుకొట్టారు. పవన్‌కళ్యాణ్ స్కూల్ అసిస్టెంట్ (మ్యాథ్స్), శిరీష స్కూల్ అసిస్టెంట్ (బయలాజిక్ సైన్స్) టీచర్ నియామక పత్రాలను బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా హైదరాబాద్‌లో అందుకున్నారు.

పవన్‌కళ్యాణ్‌కు నాలుగు.. శిరీషకు మూడు జాబ్స్..

పవన్‌కళ్యాణ్ నాలుగు ఉద్యోగాలకు సెలెక్ట్ అయ్యాడు. 2023లో టీఎస్ ఎస్‌పీ బెటాలియన్ కానిస్టేబుల్‌గా, గ్రూప్-4 జూనియర్ అసిస్టెంట్, 2024లో గురుకులంలో టీజీటీ (మ్యాథ్స్) సెలెక్ట్ అయి ప్రస్తుతం ఆదిలాబాద్‌లో పని చేస్తున్నాడు. ఇటీవల డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ ఉద్యోగానికి ఎంపికై నియామక పత్రం అందుకున్నాడు. శిరీష మూడు ఉద్యోగాలకు ఎంపికైంది. మొదట 2023లో బీసీ గురుకులంలో టీజీటీగా ఎంపికై గొల్లపల్లి బాలికల గురుకులంలో జాయిన్ అయింది. అదే సమయంలో టీజీటీ మైనార్టీ గురుకులంలో జనరల్ సైన్స్‌లో ఎంపికైంది. డీఎస్సీలో స్కూల్ అసిస్టెంట్ (బయలాజికల్ సైన్) ఉద్యోగానికి ఎంపికైంది. తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే తాము కష్టపడి చదివి.. ఉద్యోగాలకు ఎంపికైనట్లు పవన్‌కళ్యాణ్, శిరీష తెలిపారు.

పవన్ కళ్యాణ్

శిరీష

సహకార సంఘ పాలకవర్గం నిరసన

మల్లాపూర్, అక్టోబర్ 10: సిరిపూర్‌లోని సహకార సంఘం సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సంఘం అధ్యక్షుడు బద్ధం అంజిరెడ్డి ఆధ్వర్యంలో సంఘ కార్యాలయ ఆవరణలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష గురువారం నాటికి ఆరో రోజుకు చేరింది. పాలకవర్గ సభ్యులు దీక్ష శిబిరంలో మోకాళ్లపై కూర్చొని నిరసన తెలిపారు. ఇక్కడ వైస్ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన
తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటి నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వాక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది. మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను ''ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రికోర్స్ పద్ధతి లేని విధంగా'' తేది: **21 అక్టోబర్, 2024న మ॥ 12.30 గం. నుండి మ॥ 3.30 గం. మధ్య** (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది. **రుణగ్రహీతలు మరియు బకాయి మొత్తం వివరాలు:**

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నెం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్థూల బరువు	నికర బరువు
1	కోరుట్ల C2387 TG	xxxxxxxxxxxxx8361	కుర్మ ఈశ్వర్	126003.5	07-జూన్-24	22.64	22.18
2	కోరుట్ల C2387 TG	xxxxxxxxxxxxx2644	దుంపల ప్రదీప్	156112	24-సెప్టెంబర్-24	33.72	30.14
3	జగిత్యాల	xxxxxxxxxxxxx3900	కటకం హేమలత	34613	24-సెప్టెంబర్-24	8.2	8.1
4	జగిత్యాల	xxxxxxxxxxxxx3556	షేక్ షాజిదా	37428	06-సెప్టెంబర్-24	10.5	9.2
5	కోరుట్ల C2387 TG	xxxxxxxxxxxx9987	కోడూరి సుధీర్ కుమార్	94685	26-ఆగస్టు-24	19.7	19.3
6	కమాన్ బ్రాంచ్ KA KRN TG	xxxxxxxxxxxx3109	గుగులోతు సురేష్ నాయక్	99797	04-ఆగస్టు-24	20	19.8
7	కమాన్ బ్రాంచ్ KA KRN TG	xxxxxxxxxxxx4752	మహమ్మద్ సమీర్ అహ్మద్ ఖాన్	63055	24-సెప్టెంబర్-24	14.9	14.7
8	సిరిసిల్ల KRN TG	xxxxxxxxxxxx0786	నక్కా నాగరాజు	70065	15-మార్చి-24	13.51	11.76
9	జగిత్యాల	xxxxxxxxxxxx6170	మహమ్మద్ గౌసొద్దీన్	120227	26-ఆగస్టు-24	24.9	24.9
10	పెద్దపల్లి	xxxxxxxxxxxx6062	సుంకరి రూపా వాణి	133974	07-జూన్-24	23.6	23.12
11	పెద్దపల్లి	xxxxxxxxxxxx9027	గంటా రాజు	119770	24-సెప్టెంబర్-24	23.3	22.36
12	రామగుండం	xxxxxxxxxxxx5016	మల్లేష్ ఏల్పుల	45279	24-సెప్టెంబర్-24	9.5	9.31
13	రామగుండం	xxxxxxxxxxx4618	గంధం శ్రీనివాస్	63263	07-జూన్-24	9.08	8.98

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అధారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో **మ॥ 12.30 గం. నుండి మ॥ 3.30 గం.** మధ్య నిర్వహించబడును. సవివరమైన నియమనిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.

అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్.

ప్రజల కోసం ప్రాణమిస్తా

- పార్టీ మారే ప్రసక్తే లేదు
- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 10: నియోజకవర్గ ప్రజల కోసం అవసరమైతే ప్రాణామిస్తానని, కానీ పార్టీ మారే ప్రసక్తే లేదని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల స్పష్టం చేశారు. గురువారం ఇబ్రహీంపట్నం రైతు వేదిక వద్ద 17గ్రామాలకు చెందిన 77 మంది లబ్ధిదారులకు ₹77.08లక్షల విలువైన కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసి, మాట్లాడారు. కల్యాణలక్ష్మి చెక్కుల మంజూరు కోసం ఎవరికీ రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆడబిడ్డల కష్టసుఖాలు తెలుసున్నందునే లబ్ధిదారులకు నేరుగా చెక్కులు అందించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు కావస్తున్నా.. ఇప్పటి వరకు తులంబంగారం, ₹4వేల పింఛన్, రైతుభరోసా ఎందుకివ్వడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని గాలికి వదిలేసిందని ఎద్దేవా చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. వచ్చే ప్రభుత్వం కేసీఆర్‌దేనని.. అందరూ ధైర్యంగా ఉండాలన్నారు. అంతకు ముందు స్థానిక నాయకులు ఎమ్మెల్యేను సత్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో చంద్రశేఖర్, ఏవో రాజ్‌కుమార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎలాల దశరథ్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు చిన్నారెడ్డి, నాయకులు కంటం రమేశ్, గుంటి దేవయ్య, సంగం సాగర్, సున్నం సత్యం, తుక్కారాం, మామిడి సురేశ్‌రెడ్డి, పుప్పాల నర్సయ్య, దొమకొండ చిన్న రాజన్న, తోకల శేఖర్, కోట్టాల సురేశ్, రెబ్బటి సాగర్, అసంతి రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: కల్యాణలక్ష్మి చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ఎన్నికల్లో మోసపూరితమైన హామీలను ప్రజలకు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. అలాగే, అథ్లెటిక్స్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో ఉత్తమ కనబర్చిన చిట్టాపూర్‌కు చెందిన గణపతి హర్షవర్ధన్ రాజును సన్మానించారు. అనంతరం దుర్గాదేవీ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ వీర్‌సింగ్, మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండోమాజీ చైర్మన్ కాటిపల్లి ఆదిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కదుర్క నర్సయ్య, ఆర్బీఎస్ జిల్లా మాజీ డైరెక్టర్ దేవ మల్లయ్య, మాజీ మండలాధ్యక్షుడు జీవన్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గౌరు నాగేశ్, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 10: మండలంలోని వర్షకొండ, ఇబ్రహీంపట్నం గ్రామాల్లో దుర్గామాతకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఆవరణలో ఎమ్మెల్యేను నిర్వాహకులు సన్మానించారు. కార్యక్రమంలో ఎలాల దశరథ్‌రెడ్డి, మామిడి సురేశ్‌రెడ్డి, కంటం రమేశ్, చిన్నారెడ్డి, తుక్కారాం, పుప్పాల నర్సయ్య, రాజన్న, తోకల శేఖర్, బాయ్ పెద్ద లింగారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, దుర్గామాత కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పది నెలల్లో పదేండ్ల వెనక్కి వెళ్లిన తెలంగాణ

మల్లాపూర్, అక్టోబర్ 10: గత పది నెలల్లో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో పదేండ్ల వెనక్కి వెళ్లిందని ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఆయన 70 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు.

కొనసాగుతున్న దేవీ శరన్నవరాత్రోత్సవాలు

మారుతీనగర్, అక్టోబర్ 10: పట్టణంలో కుల, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాల్లో దేవీ శరన్నవరాత్రోత్సవాలు కొనసాగుతున్నాయి. త్రిశక్తి ఆలయంలో దుర్గామాతకు వేదపండితుడు విధుమౌళి శర్మ ఆధ్వర్యంలో పూజలు చేశారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు దుర్గామాతను దర్శించుకొని పూజలు చేశారు. దుబ్బవాడలోని పటేల్స్ యూత్ దుర్గామాత మండపం వద్ద మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించారు. హనుమాన్‌నగర్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామండపం వద్ద చండీహోమం చేశారు.

కోరుట్ల, అక్టోబర్ 10: పట్టణంలోని పద్మశాలీ కులోన్నతి సంఘ భవనంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు-సరోజన దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం నాయకులు ప్రసాద్, మధు, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

కథలాపూర్, అక్టోబర్ 10: మండల కేంద్రంలో దుర్గాదేవీని మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్ధినేని నాగేశ్వర్‌రావు, డైరెక్టర్ సబ్బని గంగు, బీఆర్ఎస్ మాజీ మండలాధ్యక్షుడు కల్లెడ శంకర్, నాయకులు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల టౌన్/మల్లాపూర్, అక్టోబర్ 10: జిల్లా కేంద్రంలోని వాసవీ మాత ఆలయంలో అమ్మవారు కాళికామాత అలంకరణలో భక్తులకు దర్శమిచ్చారు. కార్యక్రమంలో వైదిక క్రతువులు శ్రీనివాస్‌శర్మ, సిరిసిల్ల భాస్కర్‌శర్మ, శ్రీధర్, వెంకటరమణ, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పూటూరి నవీన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు. మల్లాపూర్‌లోని వాసవీ మాత ఆలయంలో దుర్గాదేవీ శరన్నవరాత్రోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బోనాలు చేశారు. ఆర్యవైశ్య సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ అభ్యర్థులు రిపోర్ట్ చేయాలి

జగిత్యాల టౌన్, అక్టోబర్ 10: డీఎస్సీ-24లో 1:1 ద్వారా ఎంపికై హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి సభాసమయంలో ఉద్యోగ ఉత్తర్వులు పొందిన అన్ని కెటగిరీలకు చెందిన అభ్యర్థులు ఈనెల 11న సాయంత్రం 5 గంటల్లోగా తమ ఉత్తర్వులతో డీఈవో కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని జిల్లా విద్యాధికారి జగన్మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు గమనించాలని పేర్కొన్నారు.

విద్యార్థినుల ప్రతిభ

జగిత్యాల, అక్టోబర్ 10: రాష్ట్ర స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీల్లో జగిత్యాలలోని సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు అమర్లపూడి కీర్తి, సాత్వికాంజలి ప్రతిభ చూపి పతకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ గునుక శ్రీలత ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు, సిబ్బంది అభినందించారు.

రతన్ టాటాకు ఘన నివాళి

జగిత్యాల టౌన్/జగిత్యాల రూరల్/రాయికల్/కథలాపూర్/కోరుట్ల, అక్టోబర్ 10: జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద భారత సురక్ష సమితి ఆధ్వర్యంలో రతన్ టాటా చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో భారత సురక్ష సమితి సభ్యులు ఏసీఎస్ రాజు, అక్కినపెల్లి కాశీనాథం, సింగం గంగాధర్, వేముల పోచమల్లు, నరేందుల శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, బండారి మల్లికార్జున్, లక్ష్మారెడ్డి, మాడిశెట్టి మల్లేశం, సంపత్‌రావు తదితరులు పాల్గొన్నారు. అలాగే, రతన్ టాటా మృతికి మాల మహానాడు ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు చిత్తారి ప్రభాకర్ సంతాపం తెలిపారు. రాయికల్‌లో రతన్ టాటా చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, ఎస్ఐ సుధీర్ రావు, ఏఈ ప్రసాద్, తురగ శ్రీధర్ రెడ్డి, గుర్రం మహేందర్ గౌడ్, మ్యాకల రమేశ్, దివాకర్ రెడ్డి, ఎలిగేటి అనిల్, గట్టు అనిల్, బొడగం శ్రీకాంత్, మహేందర్, అంబల్ల సంజీవ్, ప్రేమ్, శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కథలాపూర్ మండలం దూలూరు గ్రామంలో రతన్ టాటా మృతికి కొవ్వొత్తులతో నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీనివాస్, జలంధర్, కృష్ణారెడ్డి, సాయిరెడ్డి, రవి, రాజిరెడ్డి, గంగారెడ్డి, నరేశ్, మల్లయ్య, మహేందర్, మారుతి, సాంబయ్య పాల్గొన్నారు. కోరుట్ల పట్టణంలోని కార్గిల్ చౌక్ వద్ద రతన్‌టాటా చిత్రపటం వద్ద వ్యాపారులు, యువజన సంఘాల ప్రతినిధులు, నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు.

రోడ్డు ప్రమాదంలో హోంగార్డు దుర్మరణం

మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 10: పట్టణ శివారులో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ హోంగార్డు దుర్మరణం చెందాడు. సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మెట్‌పల్లి పట్టణానికి చెందిన ఓంకారం సుబ్బరాజు(43) జగిత్యాల రూరల్ పోలీసు స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వర్తిస్తున్నాడు. సెలవుపై మెట్‌పల్లికి వచ్చిన సుబ్బరాజు పట్టణ శివారులోని ఓ హోటల్‌లో టిఫిన్ చేశాడు. ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తుండగా నిజామాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వెనుక నుంచి వచ్చి ఢీకొట్టింది. సుబ్బరాజు తలపై నుంచి బస్సు వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బస్సు డ్రైవర్ సుమన్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు. కాగా, సుబ్బరాజుకు భార్య, కూతురు, ముగ్గురు కుమారులున్నారు.

జాతీయ మానసిక ఆరోగ్య దినోత్సవం

మేడిపల్లి, అక్టోబర్ 10: మేడిపల్లి పీహెచ్‌సీలో గురువారం జాతీయ మానసిక ఆరోగ్య దినోత్సవం నిర్వహించారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రమ పాల్గొన్నారు.

గల్ఫ్ కార్మికుల హర్షం

మేడిపల్లి, అక్టోబర్ 10: గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 205, 206 విడుదల చేయడంపై భీమారం మండలం మన్నెగూడెంకు చెందిన గల్ఫ్ కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. టీపీసీసీ గల్ఫ్ కాంగ్రెస్ అధ్యక్షుడు, సర్పంచుల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, గల్ఫ్ జేఏసీ అధ్యక్షుడు గుగ్గిళ్ల రవిగౌడ్‌ను గల్ఫ్ కార్మికులు గురువారం శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గౌరి భూమయ్య, గల్ఫ్ కార్మికులు కొత్తపెల్లి భూమేశ్వర్, నర్సింగరావు, గోపిడి మహిపాల్, కొత్తపెల్లి నాగయ్య, తేలు రాజేందర్, కొత్తపెల్లి మహేశ్, వడ్లకొండ గోవర్ధన్, ఆర్మూరు శ్రీను, బొబ్బల మహేశ్, సాయిరాం పాల్గొన్నారు.

బతుకమ్మ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

మారుతీనగర్, అక్టోబర్ 10: మెట్‌పల్లి పట్టణంలోని వట్టివాగు, వెంకట్రావుపేట పెద్ద చెరువు, పోలీస్‌స్టేషన్ వెనుక ఉన్న చిన్నకెనాల్, వెల్లుల్ల రోడ్‌లోని బ్రిడ్జి ప్రాంతాల్లో బతుకమ్మ ఘాట్లను మున్సిపల్ కమిషనర్ మోహన్ గురువారం పరిశీలించారు. చెత్తా చెదారాన్ని తొలగించి, మహిళలకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎస్ఈ రత్నాకర్, ఏఈ మారు విష్ణు, జవాన్ ముజీబ్, నరేశ్, అశోక్, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు సత్కారం

కోరుట్ల, అక్టోబర్ 10: పట్టణానికి చెందిన ఆదర్శ యువసేవా అసోసియేషన్ ఆధ్వర్యంలో డీఎస్సీలో ప్రతిభ చూపి ఉపాధ్యాయ కొలువులు సాధించిన దార సుమన్, మామిడిపల్లి రామకృష్ణను గురువారం సత్కరించారు. ఇక్కడ అసోసియేషన్ అధ్యక్షుడు అజ్మత్ అలీ, ప్రధాన కార్యదర్శి ముసావీర్, విజయ్ కుమార్, తదిరులున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కథలాపూర్, అక్టోబర్ 10: మండలంలోని తాండ్రియాల గ్రామానికి చెందిన నిరుపేద పత్రి లక్ష్మి ఇటీవల మృతి చెందారు. కాగా, బాధిత కుటుంబానికి గురువారం గ్రామానికి చెందిన రుద్ర రచన రూ. 5 వేల నగదు, దుస్తులు అందజేశారు.

బాధితులకు తక్షణం న్యాయం చేయాలి

మేడిపల్లి, అక్టోబర్ 10: పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితకులకు తక్షణమే న్యాయం చేయాలని ఎస్పీ అశోక్‌కుమార్ పేర్కొన్నారు. వార్షిక తనిఖీలో భాగంగా గురువారం ఆయన మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం నేరాలు తగ్గుముఖం పట్టాయన్నారు. అసాంఘిక కార్యకాలాపాలకు ఎవరైనా పాల్పడితే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలపై ఆరా తీశారు. విధి నిర్వహణలో సిబ్బంది క్రమశిక్షణతో ఉండాలని సూచించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర